## గుర్తుంచుకోండి

- మీ శిశువు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ నెలల ముందు జన్మించిన లేదా పుట్టినప్పుడు 2 కిలోల కంటే తక్కువ బరువు ఉన్న, మీ శిశువుకు కంటి పరీక్ష అవసరమవుతుంది.
- మొదటి పరీక్ష 30 రోజులు లోపు చెయ్యాలి.
- ఒకటి కంటే ఎక్కువ సార్లు కంటి పరీక్ష అవసరం కావచ్చు
- ఈ కంటి పరీక్షా పూర్తిగా సురక్షితం మరియు ప్రత్యేక నిపుణులైన కంటి వైద్యులు చేస్తారు .
- చికిత్స అవసరమైతే 2-3 రోజుల్లో చెయ్యాలి.



ఈ ఆసుపత్రిలో ఈ కంటి పరీక్ష ఉచితం.

INDIAN INSTITUTE OF PUBLIC HEALTH HYDERABAD

LONDON SCHOOL of HYGIENE &TROPICAL MEDICINE

THE QUEEN ELIZABETH DIAMOND JUBILEE TRUST



# మీ శిశువు 9 నెలలు నిండకముందే జన్మించిందా?

- మీ శిశువు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ నెలల ముందు జన్మించిన లేదా పుట్టినప్పుడు 2 కిలోల కంటే తక్కువ బరువు ఉన్న, మీ శిశువుకు కంటి పరీక్ష అవసరమవుతుంది.
- ఇది ఎందుకంటే కొంతమంది శిశువులు నెలలు నిండకముందే జన్మించడం వలన, రెటినోపతి అఫ్ ప్రిమెట్యుచ్రిటి అనే సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది, అది తీవ్రతరం కూడా కావచ్చును

## మీ బిడ్డ పుట్టినప్పుడు 2 కిలోల కంటే తక్కువ బరువు ఉందా?

- ఈ పరిస్థితి మూలాన అంధత్వం కూడా రావచ్చును
- పుట్టిన 30 రోజులలోపు పరీక్ష చేసి చికిత్స చేస్తే శిశువు దృష్టిని కాపాడవచ్చు





కళ్ళు బయటకు మామూలుగానే కనిపించిన రెటినోపతి అఫ్ ప్రిమెట్యుచ్రిటి కంటి లోపల భాగాన్ని దెబ్బ తీస్తుంది.

## నా బిడ్డ కళ్ళను ఎప్పుడు పరీక్షించాలి?

30 రోజుల లోపు శిశువుల కళ్ళను పరీక్ష చేయటం తప్పనిసరి. అవసరమైతే కంటి వైదులు శిశువు కళ్ళను ఒకటికంటే ఎక్కువ సార్లు పరీక్షిస్తారు. కనుక మీరు మీ శిశువును డిస్చార్జి అయి ఇంటికి తీసుకువెళ్ళిన తరువాత కూడా వైద్యుల సలహానుసరించి మరల సకాలంలో ఎస్ ఎన్ సి యు కి తీసుకొని వెళ్ళాలి. చికిత్స అవసరం అయితే 2 లేదా 3 రోజులలోపు చెయ్యాలి

## నా బిడ్డ కళ్ళు ఎలా పరీక్షిస్తారు?

పరీక్ష కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటుంది మరియు పూర్తిగా సురక్షితం. ఒక నర్సు రెండు కళ్ళకు కంటి చుక్కలు వేస్తుంది మరియు కంటి వైద్యులు ఒక ప్రకాశవంతమైన కాంతిని ఉపయోగించి కంటి లోపల పరీక్షిస్తారు.

